# కొత్త అనుభవం

— ఎస్. రవిశంకర్

రాత్రి పదయ్యింది. హైద్రాబాద్ నుండి విజయవాడ వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు బయల్దేరడానికి మరో పది నిముషాలుంది.

ఆ బస్సులో ఐదో వరుసలో కిటికీ ప్రక్క సీట్‌లో కూర్చున్న రాధ మరోసారి రిస్ట్ వాచ్ వంక చూసుకుంది విసుగ్గా—

బస్సు స్టార్టయ్యాక ఎక్కొచ్చు అనుకున్న వాళ్లు కిందే నిలబడి కబుర్లాడుకుంటున్నారు సెండాఫ్ ఇవ్వటానికి వచ్చిన వాళ్ళతో

మరో పది నిముషాలకి కాలుస్తున్న సిగరెట్‌ని కాలి కింద పడేసి తొక్కి బస్సెక్కాడు డ్రైవర్.

కండక్టర్ కూడా వెనకే ఎక్కి తలుపు మీద రెండుసార్లు గట్టిగా బాదాడు పాసింజర్లని ఎక్కమన్నట్టు.

అంతా ఒక్కసారిగా బిలబిల మంటూ బస్సులోకి ఎక్కేసారు. డ్రైవర్ ఇంజన్ స్టార్ట్ చేసాడు.

చివరగా బస్సులోక్కి ఎక్కిన యువకుడు తన సీట్ వెతుక్కుంటూ వచ్చి రాధ దగ్గర ఆగిపోయారు. తను రిజర్వ్ చేసుకున్న సీటు అదో కాదో అన్నట్లు ఓసారి టికెట్ వంకా సీట్ నెంబర్ వంక చూసి తనదేనని నిర్ధారించుకున్నాక సీట్లో కూర్చున్నాడు ఓ ప్రక్కగా వాలి.

తన ప్రక్క సీట్‌లో కూర్చుంటున్నప్పుడే ఓసారి క్రీగంట అతన్ని గమనించింది రాధ.

27– 30 మధ్య వయసుంటుంది. నీట్‌గా టక్ చేసి డిగ్నిఫైడ్‌గానే కనబడ్డాడు.

అతను కూడా అలాగే రాధని ఓ క్షణం చూసాడు చూసీ చూడనట్టు. అందగత్తే అనుకున్నాడు.

కండక్టర్ టికెట్స్ చెక్ చేసుకున్నాక రైట్ రైట్ అన్నాడు.

బస్ స్టార్టయింది.

అంత వరకూ దిక్కులు చూస్తూ రాధకి దూరంగా ఓ వారగా కూర్చున్న అతను నెమ్మదిగా ఇటు తిరిగి ఎక్కడి దాకా అడిగాడు.

'విజయవాడ' ముక్తసరిగా సమాధానమిచ్చింది.

నేనూ విజయవాడకే చెప్పాడు అడక్కపోయినా.

రెండు నిముషాల తర్వాత మళ్ళీ చెప్పాడు. నేను మద్రాస్‌లో సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాను పేరు సుందర్రావ్.

మీ పేరు అన్నట్లు చూసాడు.

సమాధానం లేకపోయే సరికి తనే చెప్పాడు.

పని మీద హైదరాబాద్ వచ్చాను. ఎలాగూ ఆంధ్రా వచ్చాను కదా అని విజయవాడలో మాకు తెలిసిన వాళ్ళుంటే చుట్టానికి వెళుతున్నాను. అక్కడ రేపు ఓ పూట వుండి మద్రాసు డ్రైవ్ కేస్తాను.

ఊహూ అన్నట్టు తలాడించింది.

జాబ్ చేస్తున్నారా— మళ్ళీ అడిగాడు.

ఇక మాట్లాడకపోతే బాగోదన్నట్టు నోరు విప్పింది. అబ్బే లేదు. ఆ ప్రయత్నం మీదే విజయవాడ వెళుతున్నాను. రేపు ఇంటర్వ్యూ.

మొదటిసారా? అడిగాడు.

లేదు. ఇప్పటికి ఏడెనిమిదయ్యాయి.

అది కాదు విజయవాడ.

కాదు. అక్కడ మా అక్కవాళ్ళున్నారు. అప్పుడప్పుడూ వెళుతూనే వుంటాను.





ఒంటరిగానే వెళుతున్నారు. ఎవ్వరూ తోడు లేరు.

తోడెందుకు. ఇక్కడ బయల్దేరితే తెల్లారే సరికి విజయవాడలో వుంటాంగా.

ధైర్యవంతులే. మెచ్చుకోలుగా అన్నాడు.

మరేమనుకున్నారు అన్నట్టు చూసింది.

అప్పుడే బస్ ఓ టర్న్ తిరిగింది. రివ్వున గాలి దూసుకొచ్చింది కిటికీ గుండా. ఆ గాలికి రాధ పవిట ఎగిరి సుందర్రావ్ మోకాళ్ళ మీద పడింది. ముందు కొరిగి పవిటని తీసుకుంటున్నప్పుడు తన దృష్టిని రాధ ఎద మీదికి పారించాడు సుందర్రావు.

కొద్దిగా లో నెక్ బ్లౌజ్, దానికి తగ్గట్టు కొద్దిగా ముందుకు వంగిందేమో బ్లౌజ్‌లో నుండే బలంగా బయటికి తన్నుకొస్తున్న వక్ష ద్వయం రెండు

...ర్వతాల్లాగానూ... మెడ దగ్గర్నుండి జారి వక్ష స్థలం మధ్య నుండి కిందికి దిగిన బంగారు చైన్ సెలయేరు లాగానూ తోచాయి సుందర్ కంటికి.

కొన్ని క్షణాలు పాటు చూపుని మరల్చుకోలేక పోయాడు.

బస్సు సిటీ లిమిట్స్ దాటగానే బస్సులోని లైట్లు ఆర్పేశాడు డ్రైవర్.

కిటికీ నుండి గాలి రివ్వున లోనికి దూసుకొస్తుంటే అన్నాడు చలిగా వుంది కదూ అని.

'ఊ' అంది.

కిటికీ మూసేయండి మరి.

కిటికీ మూయటానికి ప్రయత్నించింది. కాని బిగుతుగా వుందేమో ఒక్క అంగుళం కూడా జరపలేక పోయింది.

వుండండి నేను మూస్తాను అంటూ లేచి ముందుకొంగి కావాలనే తన కాలుని రాధ కాలుకి ఆనించి కిటికీని తలుపుని గట్టిగా లాగి మూసేడు.

మళ్ళీ తన సీట్లో కూర్చుంటూ యథాలాపంగా రెండు సీట్లకీ మధ్యనున్న హేండ్ రెస్ట్ మీద తన చేతినేసాడు. దాని మీద రాధ చేయి కూడా వుందేమో చేతి మీద చేయి పడింది. వెంటనే చేతిని పక్కకి తీసుకుంది.

సుందర్రావు తనూ చేతిని తీసేసి మోచేతిని మాత్రం సీట్ చివరంటూ రెస్ట్ మీద వుంచాడు.

రాధ మోచేతిని రెస్ట్ ముందు చివరన్న వుంచి కూర్చుంది.

బస్సు నడుస్తూ వుంది.

బస్సు కుదుపులో తన మోచేతిని రాధ వంక పొడిచాడు.

రాధ ఒంటికీ చేతికీ మధ్యనున్న గాప్ లోంచి సరిగ్గా అది పొంగులని తాకింది.

బాగుంది. చిన్నగా వినబడీ వినబడనట్టు గొణిగాడు.

రాధకి క్షణకాలం చికాకేసింది. కిటికీ వంక వాలిపోయి అర్ధం కూడా బయటికి చూస్తూ సుందర్ చేష్టల గురించి ఆలోచనలో పడింది.

తనకి దగ్గర దగ్గర పాతికేళ్ళు. ఇంత వరకూ మగస్పర్శ అంటే తెలీదు.

తన ఫ్రెండ్స్ విచ్చలవిడిగా బోయ్ ఫ్రెండ్స్‌తో తిరిగినా తను మాత్రం ఇంత వరకూ ఆ విషయంలో మడికట్టుకు కూర్చుంది.

కట్నం ఇచ్చుకోలేని తనకి ఇప్పుడప్పుడే పెళ్లయ్యే అవకాశమూ లేదు. ఇప్పటికో అరడజను సంబంధాలు కేవలం ఆ కారణంగానే తప్పి పోయాయి.

తనకీ కోరికలున్నాయి. కానీ వాటిని బలవంతాన అణుచుకుంది.



ఇంటి ఖర్చులు!

“మీ ఆయనతో విడాకులు ఎందుకు తీసుకోవాలను కుంటున్నావ్?” జడ్జీ గారు అడిగారు సుమిత్రని.

“ఇంటి ఖర్చులకు సరిపడ డబ్బులు ఇవ్వడం లేదు మా ఆయన... అందుకే!..” అంటూ చెప్పింది సుమిత్ర.

“ఇంటి ఖర్చులకీ విడాకులకీ ఏమిటి సంబంధం?” ఆశ్చర్యంగా చూసాడు జడ్జి.

“విడాకులు తీసుకుంటే భర్త ద్వారా జీవితభత్యం ఇప్పిస్తారు కదా. ఆ డబ్బులతో ఇంటి ఖర్చులు చూడొచ్చని...”

తన కోరికని పూర్తిగా కాకపోయినా కొద్దిపాటైనా తీర్చుకోవటానికి ఇదే మంచి సమయం.

సుందర్రావు కూడా యిటు హైద్రాబాద్ వాడు కాదు. అటు విజయవాడ వాడు కాదు. మద్రాసు... కాబట్టి బస్సు దిగితే అతనెటో... తనెటో... ఈ విషయం మూడో కంటికి తెలీదు. కాబట్టి సుందర్రావుకి అడ్డు చెప్పకుండా ఆ ఆనందాన్ని కూడా చవి చూద్దామన్న నిర్ణయాని కొచ్చింది. ఎంతయినా బస్సులో గాబట్టి పైపై సరదాకే వీలు పడుతుంది. ఆ మాత్రం చాలు తనకి. అంతకు మించి ఇష్టం కూడా లేదు.

ఒక నిర్ణయానికొచ్చిందేమో మళ్ళీ ఇటు సుందర్రావ్ వైపు వాలింది మామూలుగా. ఒకటి రెండు నిముషాలు వూరుకున్న సుందర్రావు మళ్ళీ తన పాత ట్రిక్‌నే ప్రయోగించాడు.

ఈసారి రాధ కదల్లేదు.

దాన్ని గ్రీన్ సిగ్నల్‌గా తీసుకుని సుందర్రావ్ రెచ్చిపోయాడు. మోచేతిని మరింత ముందుకి తోసాడు. మెత్తగా వెచ్చగా తగిలింది రాధ ఎద.

ఏమీ ఎరగని దాన్లా అలాగే కూర్చుని ఆ చేతి స్పర్శని అనుభవిస్తోంది రాధ.

సుందర్ తన మోచేతిని తప్పించి తన ఎడం చేతిని కుడి చేతి మీదుగా పోనిచ్చి రాధ చేతికింది నుండి ఎద మీదికి చేర్చాడు.

ఏమిటీ పని... చిరుకోపం ప్రదర్శించింది గుసగుసగా...

ఏమిటంటే... ఇది అంటూ సున్నితంగా వత్తి... ఏం బాలేదా... అన్నాడు చిన్నగా నవ్వి.

వెంటనే ఒప్పుకున్నట్టు వుండకూడదని చేయి తీయండి అంది తన చేత్తో అతని చేతిని తప్పించే ప్రయత్నం అయిష్టంగానే చేస్తూ.

తీయను అన్నట్టు చేతి పట్టుని మరింత గట్టిగా బిగించాడు.

అదే మొదటి మగ స్పర్శేమో రాధ నరాలు జివ్వుమని స్పందించి తీయమని పట్టుకున్న చేతిని మరింత గట్టిగా తనకేసి హత్తుకుంది.

ఇదే అదనుగా సుందర్రావ్‌కి రెచ్చిపోయాడు.

తన కుడి చేతిని రాధ మెడ మీదుగా వేసి అరచేతిని యూనెక్ బ్లౌజ్‌లోకి గబాలున తోసాడు. ఏ అడ్డూలేని ఎద ఆ చేతిలో సరిగ్గా ఇమిడి పోయింది.

అందిన ఆ అందాన్ని సున్నితంగా వత్తుతుంటే తమకంగా కళ్ళు అరమోడ్పులు చేసి ఆ సుఖాన్ని తనివి తీరా ఆస్వాదిస్తోంది రాధ.

తన ముఖాన్ని కాస్త ముందుకు చాచి రాధ చెంపకి పెదాల్నానించాడు.

ష్... ఎవరన్నా చూస్తారేమో అంది.

సీట్లు ఎత్తుగా వున్నాయి. ముందువాళ్ళుగానీ వెనక వాళ్ళుగానీ చూసే అవకాశం లేదు. పక్క వరసలోని ముసలి జంట ఎప్పట్నుండో గురక పెడ్తున్నారు.

ఎవ్వరూ చూడటం లేదు. ఆ అవకాశం కూడా లేదు అన్నాడు గుసగుసగా. అలా అంటూనే తన ఎడం చేతిని ఆమె చెంపమీద చేర్చి ముఖాన్ని తన వైపు తిప్పుకుని తమకంతో అదురుతున్న అధరాల్ని తన అధరాల్తో మూసేసాడు.

అంతే శరీరమంతా విద్యుత్ పాకినట్లుగా తియ్యటి అలజడి. తనకు తెలీకుండానే తన చేతిని సుందర్ చుట్టూ అల్లేసింది.

సుందర్రావ్ తన పని చకచకా చేసుకుపోతు న్నాడు.

అతని చేతులు ఆచ్ఛాదన లేని తన పొంగుల మీద యదేచ్ఛగా నాట్యం చేస్తుంటే అప్పుడు తీసుకుంది తన బ్లౌజ్‌ని, బ్రాని కూడా తప్పించేసా డన్న సంగతి.

ముక్కూ మొహం తెలియని వ్యక్తి చేతిలో ఇంత యిదిగా 'యిదయ్యి పోవటం తనకే ఆశ్చర్యం కలిగించింది. కానీ దొరుకుతున్న యీ అందమైన అనుభవాన్ని ఈ రాత్రంతా పూర్తిగా అనుభవించాలనుకుంది. తమకంగా అతని చుట్టూ చేతుల్ని బిగించి తనవైపు లాక్కుంది.

దూరంగా మిణుకు మిణుకు మంటూ లైట్లు కనబడే సరికి ఏదో ఊరొస్తున్నట్లుంది అంటూ గబాల్న ఎదపొంగుని వదిలేసి చేతిని ఆమె మెడమీదుగా వెనక్కి లాగేసుకుని మళ్ళీ మామూలు స్థితికొచ్చేసాడు సుందర్రావ్.

రాధ కంగారుగా బ్రా హుక్ పెట్టుకుని, ఆ

వెంటనే బ్లౌజ్ హుక్స్ టకటకా పెట్టేసుకుని పైట సరి చేసుకుంటూ మనసులోనే విసుక్కుంది ఆ ఊరేదో ఇంత తొరగా రావాలా అని.

బస్సు మరో మూడు నిమిషాల్లో సూర్యాపేటలో ఆగింది. డ్రైవర్ బస్‌లో లైట్లు వేసి కిందికి దిగాడు కండక్టర్‌తో పాటు.

ఈ బస్సు ప్రయాణాన్ని మీరు జీవితాంతం గుర్తుంచుకుంటారు కదూ అంటూ చిలిపిగా రాధ కళ్ళల్లోకి చూసాడు.

వెలుగులో సుందర్రావ్ వంక చూడాలంటేనే పెద్ద సిగ్గు ముంచుకొచ్చింది. చిన్నగా నవ్వి ఏమీ ఎరగనట్టు కిటికీలో నుండి బయటికి చూస్తూ కూర్చుంది.

బస్ లోంచి ఓ పది మంది వరకూ కిందికి దిగారు కాఫీ సిగరెట్స్ తాగటానికి.

సుందర్రావ్ కూడా దిగాడు.

ఓ పది నిముషాల తర్వాత బస్సు బయల్దేరటానికి సిద్ధమయ్యింది.

అందరూ వచ్చినట్టేనా— కండక్టర్ అన్ని సీట్ల వంక పరికించి చూస్తూ అడిగాడు.

అందరూ వచ్చారు సుందర్రావ్ తప్ప.

ఆ విషయాన్నే చెప్పింది.

డోర్ తెరిచాని బయటే చూస్తూ కూర్చున్నాడు కండక్టర్. ఐదు నిముషాలైనా రాకపోయే సరికి విసుక్కుంటూ అడిగాడు ·ఎక్కడికెళ్లినట్టూ అని.

ఏమో అంది తనకేం తెలుసూ అన్నట్టు.

ఈ స్టేజేనేమో అతన్ది ఎవరో అన్నారు.

లేదు విజయవాడ వరకు అన్నారు చెప్పింది రాధ.

మరైతే యింకా రాడే.. అసహనంగా మళ్ళీ బయటికి దృష్టి సారించాడు కండక్టర్.

పోనివ్వండి.... పాసెంజర్స్ అరుస్తున్నారు.

చేసేదేం లేదన్నట్టు ఓసారి తలాడించి రైట్ రైట్ అన్నాడు..

బస్సు స్టార్టయితే అతను మిస్సయిపోతాడు... అతను మిస్సయితే.....

వస్తే బావుణ్ను... వచ్చేయాలి... వచ్చేయాలి... అనుకుంటూ తలుపు వంకే చూస్తూ అనుకుంది రాధ.

మరుక్షణంలో బస్సు స్టార్టయింది.

సుందర్రావ్ రాలేదు.

బస్సు బస్టాండ్ దాటిపోయింది.

యింక వస్తాడన్న ఆశలేదు. అంత తియ్యటి అనుభవం అర్థాంతరంగా ముగిసినందుకు లోలోనే బాధపడుతూ వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది.

# కార్టూ చెప్పే కథలు

## బ్లూఫిల్మ్

చాలారోజులుగా బ్లూఫిలిం చూడాలనుకున్న కోరిక ఆ రోజుతో తీర్చుకున్నాడు మహేష్. మొదటిసారిగా ఆరోజు ఫ్రెండ్స్‌తో కలిసి బ్లూఫిలిం చూసాడు. ప్రదర్శింపబడుతున్న సమయంలో క్యాసెట్‌లో ఏదో మిస్టేక్ రావడంతో లైట్స్ వేశారు. వెనక్కి తిరిగిచూశాడు. వెనుక ఇంగ్లీష్, లెక్చరర్ సుబ్బారావు ఉన్నాడు. అదే సమయంలో ఆయన కూడా మహేష్‌వంక చూశాడు. తక్కువ తలవంచుకున్నాడు మహేష్. ఎలాగో ఫిలిమ్ చూశాకనిపించి స్నేహితులతో బయటపడ్డాడు. మళ్ళీ మరునటిరోజు స్టాఫ్‌రూమ్‌లోకి పిలిచి



అందరిముందు క్లాస్ తీసుకున్నాడు సుబ్బారావుగారు. అంతా అయిపోయాక "సార్ మీరు నన్నొక్కన్నే చూశారు. నా ప్రక్కన మీ కుమారుడు కూడా ఉన్నాడు" అని లెక్చరర్స్ అందరూ వినేటట్లు అని బయటికి నడిచేశాడు మహేష్.

న పి. క్రిష్ణమూర్తి, హిందూపురం.

## అతి తెలివి

రాఘవయ్య గుంటూర్ నుంచి సామర్ల బస్సులో ప్రయాణం చేశాడు. సామర్లలో బస్సు దిగిన కాస్సేపటికి జేబు తడిమి చూసుకుంటే మనీ పర్సు లేదు. గుంటూర్ నుంచి సామర్ల వరకూ తన పక్కనే వొక మనిషి కూర్చున్నాడు. కాని అతను ఎవరో తెలియదు. అందుకని తెలివిగా పత్రికలో ఇలా ప్రకటించాడు. నిన్న పొద్దున్న నేను గుంటూర్ నుంచి సామర్ల బస్సులో ప్రయాణం చేస్తువుంటే నా ప్రక్కన కూర్చున్న మనిషి నా మనీ పర్సు



కొట్టేశాడు. ఆ మనిషిని నేను చాలా బాగా ఎరుగుదును. అందుచేత ఆ మనిషి వెంటనే నా పర్సును నాకు తెచ్చియిచ్చేస్తే, అతనికి పోలీసుకేసు బాధవుండదు. రాఘవయ్య, నేతాజీనగర్, సామర్ల. నాలుగురోజుల తరువాత పత్రికలో ఇలా ప్రకటన పడింది. నేను రాఘవయ్య మనీపర్సు కొట్టేసినమాట నిజమే. ఆయన నన్ను బాగా యెరుగును కనుక ఆయన స్వయంగా మాయింటికివొచ్చి మనీపర్సు తీసుకువెళ్ళవచ్చును.

— గొల్లపూడి శ్రీనివాస్, హైదరాబాద్.

## తెలివి

అది హైదరాబాద్. బంజారా హిల్స్. అమాయకరావ్ రోడ్డుపై సైకిల్‌పై వస్తూ సడన్‌గా బ్రేక్ వేసి సైకిల్‌ను భుజంపై తీసుకుని రెండు మీటర్ల దూరం నడిచాక తిరిగి సైకిల్‌ను భుజంపైనుంచి దించి మళ్ళీ సైకిలెక్కాడు.



అదంతా గమనిస్తున్న ఒక కుర్రాడు ఇలా అడిగాడు "ఏమిటండి సైకిల్‌ను అంతదూరం భుజంపై మోసుకెళ్ళి మళ్ళీ ఎక్కుతున్నారు" అపుడు అమాయకం ఆ కుర్రానితో "నాయనా! పదిరోజులకు ముందు ఇక్కడే నా సైకిల్ టైర్ బరస్ట్ అయింది. మళ్ళీ కాకుండా ముందు జాగ్రత్తపడుతున్నాను"

— పి. శ్రీనివాసమూర్తి, హిందూపురం

## విత్‌డ్రా

ఎలక్షన్లు దగ్గరికి వస్తున్నాయి. ఈసారి ఎలాగైనా పెద్దమొత్తంలో డబ్బు సంపాదించాలి. మేము డబ్బు సంపాదించేది ఇలాంటి సమయాల్లోనే. దగ్గరున్న డబ్బుతో డిపాజిట్ కట్టేసి కొన్ని బ్యానర్లు, కొన్ని పోస్టర్లు సుబ్బ కూడలి వద్ద అంటేశాను. రేపు నా ఐడియా అమలు పర్చాలి. ఒకరుకాకపోయినా ఇంకొకరు ఒప్పుకుంటారనే నమ్మక ముంది. హత్యలుచేసి సారా గుమ్మరించి, గుండాలను పోషించే వాళ్ళు నేనడిగిన డబ్బు ఇస్తారనే ధీమాతో ఉన్నాను.



మరునటిరోజు ఓ అభ్యర్థి దగ్గరికి వెళ్ళి మీకు సపోర్ట్ చేస్తూ నేను పోటీనుండి తప్పుకుంటాను యాభైవేలు ఇమ్మని అడిగాను. మరీ ఎక్కువ అడుగుతున్నావు, తగ్గించు అన్నాడు. నేను మొదట వచ్చింది మీ దగ్గరికే డబ్బు మంచినీళ్ళలా ఖర్చుపెడుతున్నారు. నాకు మాత్రం ఇవ్వలేరా. మావాళ్ళ ఓట్లన్నీ మీవే. మీ గెలుపు ఖాయం అని అతన్ని మాటల్లో మాయచేసేసరికి యాభైవేలు ఇచ్చాడు. నేను విత్‌డ్రా అయినట్టు అతని డబ్బుతోనే పేపర్లో ప్రకటన ఇచ్చాను. అతను గెలుస్తాడో లేదోగాని నాకు మాత్రం యాభైవేలు ముట్టాయి.

— ఎస్. అగస్టీన్ అమర్, కరీంనగర్.